విద్యార్థికి మార్గదర్శి ఉపాధ్యాయుడే...

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సమాజానికి మంచి పౌరులను అందించగల ఏకైక వత్తి ఉపాధ్యాయ వత్తేనని, వారే సమాజ నిర్దేశకులని పాఠశాల విద్య ఆర్‌జెడి జి.నాగమణి అన్నారు. మంగళవారం సమగ్రశిక్ష సమావేశ మందిరంలో కాకినాడ డివిజన్ ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. పాఠశాలల్లో బోధనతో పాటు క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలను ఎలా నిర్దేశించుకోవాలి, పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు పడు తున్న కృషిని వివరించాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ అన్నపూర్ణ డీవైఈవో ఆర్.జె. డేనియల్ రాజు, ఐఈ సమన్వయకర్త, సీఎంవో చామంతి నాగేశ్వరరావు, ఏఎంవో వెంకటరామారెడ్డి పాల్గొన్నారు.

మంత్రులు వేణు, విశ్వరూప్, రాజా, తోట, పొన్నాడలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి ఇలాక్కియాకు నామినేషన్ పత్రం అందజేస్తున్న ఎంఎల్‌సి అభ్యర్థి కుడుపూడి సూర్యనారాయణ

కుడుపూడి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి స్థానానికి వైసిపి అభ్యర్థిగా కుడిపూడి సూర్యానారాయణ మంగళవారం నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను కాకినాడ కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి, కాకినాడ జెసి ఇలాక్కియాకు అందించారు. ఆయన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సూర్యనగర్‌కు చెందిన వారు. ఆయన వెంట మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్ కుమార్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఉన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు

సముచిత స్థానం

- రాష్ట్ర మంత్రులు విశ్వరూప్, వేణు, రాజా

ఎంఎల్‌సి ఎన్నికల్లో 18స్థానాలకు గాను 14స్థానాలు ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు కేటాయించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని రాష్ట్ర మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, దాడిశెట్టి రాజా వివరించారు. స్థానిక సంస్థలు ఎంఎల్‌సి ఎన్నికలకు వైసిపి అభ్యర్థిగా కోనసీమ ప్రాంతానికి చెందిన కుడుపూడి సూర్య నారాయణ మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ఇన్‌చార్జి జేసీ ఇలాక్కియాకు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ధనవంతులకు మాత్రమే సాధ్యమైన ఎంపి, ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి స్థానాలలో సామాన్యులకు సైతం సీఎం జగన్ మోహన్ రెడ్డి అవకాశం కల్పించారన్నారు. ఈ ఎన్నిక లాంఛన మేనన్నారు. చేతల ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కుడుపూడి ఎంపిక సముచిత నిర్ణయ మన్నారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం సీట్లు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్ ఆశయం నెరవేరుతోందన్నారు. చంద్రబాబు హయాంలో 30శాతంగా వున్న బీసీల సంఖ్య నేడు 50శాతానికి చేరుకుందన్నారు. కుడుపూడి ఎంపిక బీసీలకు గౌరవమని వక్కాణించారు. అభ్యర్థి కుడుపూడి మాట్లాడుతూ పెద్దల సభకు ఎంపిక చేసిన సీఎం జగన్‌కు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమలాపురం ఎంపీ చింతా అనూరాధ, జడ్‌ఫి చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

రాస్తారోకోతో సాగునీటికి చర్యలు

- మళ్లీ కదిలి వచ్చిన అధికారులు
- శివారు పంట కాలువలు పరిశీలన
- యుద్ధప్రాతిపదికన చర్యలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో వేలాది ఎకరాల శివారు పంట భూములకు సాగునీరు అందడం లేదని రైతులు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారి 216 పై రాస్తారోకో చేయడంతో అధికార యంత్రాంగం మళ్లీ కదలి వచ్చింది. పి. మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంటులోని పంట పొలాలను, శివారు పంట కాలువల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్, కాకినాడ ఆర్‌డిఒ బివి రమణలతో బాధిత రైతులు తిరుకోటి నాగేశ్వ వరరావు, పితాని సత్తిబాబు మాట్లాడారు. పంట ప్రారంభ దశలోనే సాగునీరు అందక పంట ఎండిపోతోందన్నారు. రిలయన్స్, ఓఎన్‌జిసి వంటి చమురు సంస్థలకు సాగునీరు నిలుపు చేసి ఫిబ్రవరి నుంచి మార్చి నెలాఖరులోపు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నీటి ఎద్దడికి నివారణకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన అధికారులు రెండు వారాలు కావస్తున్నా ఆ మేరకు చర్యలు తీసుకోక పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన జల వనరుల శాఖ డిఇ పోచారావు రైతులు ఆందోళన చేసిన ఒక వారం రోజుల ల్లోపు సమస్య తీవ్రతను తెలుసుకుని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సాగు నీరు అందించే వారని, అటువంటి అధికారులే నేడు కరువయ్యారని తెలిపారు. .ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని, చమురు సంస్థలకు సాగునీరు కట్ చేసి పంట పొలాలకు తరలిస్తామన్నారు. మంగళవారం సాయంత్రం లోపు ఎత్తిపోతల పథకం ద్వారా ఆత్రేయపాయలోంచి సైఫాన్ లోకి నీరును పంపుచేసి శివారు భూములు తడిచేలా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ పోతురాజు, ఎంపీడీవోఎం. అనుపమ, వ్యవసాయ శాఖ ఏ.వో. ప్రశాంతి, నీటిపారుదల శాఖ ఎఇ. ఇ.ఈశ్వర్ రైతులు గొట్టుముక్కల శ్రీనివాస్, రాయుడు వీర్రాజు, పిళ్లి శ్రీను, దంగేటి ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లం కోట లాకుల సమీపంలో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎస్. ఈ. శ్రీనివాస్, ఎంపీపీ రాయుడు సునీత, వల్లు రాజుబాబు

సాగునీటి నీటి ఎద్దడి నివారణకు చర్యలు..

జల వనరుల శాఖ ఎస్ఇ. శ్రీనివాస్

సాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు వేగవంతం చేసినట్లు జల వనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. శ్రీనివాస్ తెలిపారు. తాళ్లరేవు మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడానికి ఆత్రేయ నది లో నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు పంపింగ్ చేసి పంట పొలాలకు అందించడా నికి అవసరమైన మోటార్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మల్లం కోట లాకులు, సైఫాన్ తూము మధ్యలో హై పవర్ మోటార్లు ఏర్పాటు చేశారు. ఈ మోటార్ల ద్వారా ఆత్రేయ నది నుంచి సైఫాన్ లోకి నీరు తోడి మంగళవారం అర్ధరాత్రి లోపు పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంటు, ఇతర శివారు ప్రాంతాలకు సాగునీరు హటాహుటిన అందించనున్నట్లు తెలిపారు. సైఫాన్ వద్ద జరుగుతున్న పనులను ఎంపిపి రాయుడు సునీత మంగళవారం రాత్రి పరిశీలించారు. రైతాంగానికి ఎటువంటి సాగునీటి ఎద్దడి రాకుండా ప్రతి ఎకరాకు నీరు అందేలా పూర్తిస్థాయిలో సాగు నీరందించ చాలని ఎస్. ఈ. శ్రీనివాసు ను ఆమె కోరారు. కార్యక్రమంలో వైకాపా మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజుబాబు, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్, ఇరిగేషన్ ఇఇ, డిఇ ఎఇ జల వనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్వా మార్కెట్‌పై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - కాకినాడ

చేపల తలసరి స్థానిక వినియోగాన్ని పెంచడం ద్వారా మత్స్యకారులు, ఆక్వా రైతులకు సుస్థిర ఆదాయం లభించేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త విధానాలు, పథకాల అమలుకు సమన్వయ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్స్య శాఖ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జెసి ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులు హాజయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ చేపలు, రొయ్యలు, ఆక్వా ఉత్పత్తులకు స్థానిక మార్కెట్‌ను అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు లబ్ధిదారులను గుర్తించి గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో స్వయం సహాయక సంఘాలు, మత్స్యకార సహకార సంఘాల సభ్యులకు పథకాల ప్రయోజనాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు (యూనిట్ వ్యయం రూ. 1.75 లక్షలు), ఫిష్ ఆంధ్ర డెయిలీ (యూనిట్ వ్యయం రూ. 10 లక్షలు), ఫిష్ ఆంధ్ర సూపర్ (రూ. 20 లక్షల యూనిట్ వ్యయం) తదితరాలపై అవగాహన పెంపొందించి, లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. యూనిట్ వ్యయంపై జనరల్ కేటగిరీ లబ్ధిదారులకు 40 శాతం, ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు 60 శాతం రాయితీ లభిస్తుందని వివరించారు. లబ్ధిదారులకు అందుబాటులో ఉండే రుణ అవకాశాలనూ వివరించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో సచివాలయ స్థాయిలోని గ్రామ మత్స్య సహాయకులును కూడా భాగస్వాముల ను చేయాలన్నారు. డీఆర్‌డీఏ, మెప్మాలకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేం దుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద అమలవుతున్న కార్యక్రమాల పురోగతికి కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శ్రావణి కుమారి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీపీవో ఆర్.విక్టర్, కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

గృహ సారథులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సినిమాటోగ్రఫీ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం గొల్లపాలెం మండల కార్యాలయం ఆవరణలో గృహ సారథులు, వాలం టీర్లకు నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లా డుతూ రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి గృహసారథులు, వాలంటీర్లు ప్రభుత్వం పేదల సంక్షేమానికి అమలు చేసిన పథకాలను ప్రతి ఇంటికి తెలియజేసి పార్టీ విజయానికి కట్టుబడి ఉండాలన్నారు. నియోజకవర్గ పరిశీలకులు రఘురాం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకట సుబ్బారావు, ఎంపీపీ మాత భారతి మురళి, మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసు రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) కాకినాడ రూరల్ నియోజకవర్గం అధ్యక్షునిగా దాసరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాకినాడ రూరల్ మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నవీన్‌రాజ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. కాకినాడ రూరల్ నియోజక వర్గం అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి నాయుడు బాబు, ఉపాధ్యక్షులుగా పలివెల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా శీలి లక్ష్మణ్ రావు, కోశాధికారిగా పాలిక మోహన్ కుమార్, సభ్యులుగా దొండపాటి సుధీర్ కుమార్, పి.శ్రీనివాస్, త్రిమూర్తులు, శ్రీనివాస్‌లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా కోశాధికారి వల్లూరి నానాజీ, సంఘ నాయకులు త్రినాథ్, ధర్మరాజు, కాకినాడ రూరల్ మండల సీనియర్ జర్నలిస్టు ప్రకాష్,ప్రవీణ్, దైవ,బిందాన సురేష్,భాస్కర్,ప్రసాద్,కుమార్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

తైక్వాండోలో ఆదిత్య విద్యార్థి దివ్యకు బంగారు పతకం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కళా శాల ఈసీఇ థర్డ్ ఇయర్ విద్యార్థిని కె.దివ్య కాకినాడలో నిర్వహించిన సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. మార్చి నెలలో చెన్నైలో నిర్వహించనున్న సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు దివ్య ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని దివ్యను డీన్ పి.ఎస్.వి.వి. ఎస్.ఆర్. కుమార్, ఈసిఇ. విభాగాధిపతి జి.రామకష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.ఎన్.వి.ఎస్.రామచంద్రన్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్. రవి, శంకర్ రావు, తదితరులు అభినందించారు.

23న పారిశ్రామిక విపత్తులపై మాక్‌డ్రిల్

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కర్మాగారం ఆవరణలో ఈ నెల 23వ తేదీన పారిశ్రామిక విపత్తుల నివారణ, నియంత్రణపై నిర్వహించనున్న మాక్ డ్రిల్ కార్యక్రమంలో తమ సంసిద్ధతా ప్రణాళికల అమలును సమర్ధ వంతగా ప్రదర్శించాలని డిఆర్‌ఓ కె.శ్రీధరరెడ్డి వివిధ ప్రభుత్వ శాఖలు, పారిశ్రామిక సంస్థలను కోరారు. మంగళవారం రాష్ట్ర విపత్తుల నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల్లో పరిశ్రమలలో రసాయనిక విపత్తుల నియంత్రణ సంసిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమంలో డిఆర్‌ఓ శ్రీధరరెడ్డి సమీక్షా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ అమ్మోనియా వాయువు లీకేజి విపత్తు నియంత్రణపై నిర్వహించ నున్న మాక్ డ్రిల్ కార్యక్రమంపై రాష్ట్ర అధికారులకు వివరించారు. 23వ తేదీ ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకూ ఆన్ సైట్, ఆఫ్ సైట్ మిటిగేషన్ అంశాలతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించను న్నట్లు ఆయన తెలియజేశారు. జిల్లా కలెక్టర్ నేతత్వంలో పరిశ్రమలు, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రవాణా, మున్సిపల్, పర్యావరణ, వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య, వ్యవ సాయ, సమాచార శాఖల అధికారులు, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, వివిధ పరిశ్రమల భద్రతా సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అనంతరం డిఆర్‌ఓ శ్రీధరరెడ్డి మాట్లాడుతూ మాక్ డ్రిల్‌లో పరిశీలించిన అంశాల ఆధారంగా మరింత పటిష్టమైన విపత్తుల నివారణ, నియంత్రణ ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రైసిస్ గ్రూప్ సభ్యులైన వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెత్తను విభజించి ఇవ్వడం తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మంగళవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఒకటవ సర్కిల్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, రమణయ్యపేట పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి చెత్త సేకరణను పరిశీలించారు. ప్రజలు తడి-పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారో లేదో తనిఖీ చేశారు. సేకరించిన చెత్తను హూపర్ టిప్పర్ వాహనాలలో తరలిస్తున్న విధానాన్ని పర్యవేక్షించారు.

'మడ' స్థలాల కబ్జా

- నాలుగెకరాలు చదును చేసిన ఆక్రమణదారులు
- తెలియకుండానే జరుగుతుందా?
- పలు సంఘాల నేతల విమర్శలు
- ఫారెస్ట్ అధికారి రాకతో కదిలిన డొంక

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న, ఫారెస్ట్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మళ్లీ మడ అడవులపై కబ్జాదారుల కన్నుపడింది. స్థలాలు చదును చేసుకుని నిర్మాణాలకు అనువుగా సిద్ధంగా ఉంచుకున్నారు. దీనిపై అధికారులకు తెలియకుండానే ఇదంతా జరుగుతోందా అని పలు సంఘాల నాయకలు విమర్శి స్తున్నారు. వివరాల్లోకి వెళితే కాకినాడ దుమ్ములపేటలో ప్రభుత్వ ఇళ్ల స్థలాల కోసం సిద్ధం చేసిన భూములలో మడ చెట్లునరికి వేశారని అయితే మడఅడవుల ధ్వంసంపై విశాఖకు చెందిన పర్యావరణవేత్త బొలిశెట్టి సత్యనారాయణ జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో గత ఏడాది కేసు వేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఏర్పాటు చేసిన సంయుక్త కమిటీ, దాదాపు 30శాతం మడ అడవుల విస్తీర్ణం ఆక్రమణల పాలైనట్టు నిర్ధారించింది. టౌన్‌షిప్ ప్రాజెక్టను కొనసాగించవద్దని, 'మడ అడవుల పునరుద్ధరణ' కోసం పరిష్కార చర్యలు తీసుకోవాలని కమిటీ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది.

కాలయాపన చేసిన జిల్లా అధికారులు

అవి మడ అడవుల పరిధిలోకి వస్తాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. బయో డైవర్సిటీ యాక్ట్ 2014 ప్రకారం మడ అడవులను ధ్వంసం చేయడం చట్ట విరుద్ధం..2016 సుప్రీం తీర్పు ప్రకారం మడ అడవులను రిజర్వ్ ఫారెస్ట్ గా గుర్తించాలి.. అని కేంద్ర రాష్ట్ర అటవీ శాఖలను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌ను ప్రతివాదులుగా చేర్చారు. అప్పట్లో ఎన్‌జిటి ఐదుగురు అధికా రులతో కమిటీ వేసింది. తీర ప్రాంత నియంత్రణ జోన్ ఎక్కడ వరకు చూడాలని ఆ కమిటీ అధికారులను కోరింది. మొత్తానికి తీర ప్రాంత నియంత్రణ జోన్ గుర్తించడానికి కాలయాపన చేయడంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అసంతప్తి వ్యక్తం చేయగా, మడ అడవులను పర్యవేక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్జీటీ తీర్పు ప్రకారం కమిటీ నిర్ధారణతో మళ్లీ అక్కడ మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మడ అడవులను నరికేసిన చోట తిరిగి మొక్కలను పెంచేందుకు రూ.48 లక్షలు ఖర్చవుతుందని అప్పటి కమిటీ కలెక్టర్‌కు నివేదిక అందజేసింది. అయితే అది ఇప్పటికీ అలానే ఉండిపోయింది.

ఫారెస్ట్ అధికారుల రాకతో కదిలిన డొంక

కోర్టు తీర్పు అమలు చేసేందుకు కాకినాడ ఫారెస్ట్ రేంజ్ అధికారిటి సత్య నారాయణఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు మంగళవారం అక్కడికి వెళ్ళారు. అయితే అక్కడ మొక్కలు పెంచేందుకు తీసుకోవలసిన చర్యలు, కెనాల్ నుంచి నీరు ఎలా వస్తుంది? కాలువలు ఎలా తీయాలని దానిపై, ఉన్నత అధికారులు అడిగిన యాక్షన్ ప్లాన్ తీసుకునేందుకు వెళ్లిన ఆయనకు అక్కడ జరుగుతున్న, ఎన్నో విషయాలు బయటపడ్డాయి. నాలుగు ఎకరాలకు పైగా ఇళ్ల నిర్మాణా లకు వేసిన రాళ్లను, చదును చేయడం చూసి అవాక్కయారు. వెంటనే అర్బన్ తహశీల్దార్‌కు ఫోన్ చేసి ఇక్కడ స్థల విష యంపై ఆరా తీయగా నేను అనుమతులు ఇవ్వలేదని చెప్పడంతో, వెంటనే ఆర్‌డిఒ బివి రమణకు, కార్పొరేషన్ కమిషనర్ రమేష్‌కు విషయాన్ని తెలియజేసి, ఎటువంటి అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. అయితే వారు కూడా తెలియదని సమాధానం ఇవ్వడంతో పాటుగా కమిషనర్ రమేష్ ,ప్లానింగ్ అధికారి హరిదాస్, అర్బన్ తహశీల్దార్ సీతాపతి అక్కడ చేరుకున్నారు. చదును చేసిన ప్రాంతాన్ని గుర్తించి ఎవరు చేశారని దానిపై విచారణకు ఆదేశించారు. అయితే ఇప్పటి నుంచి ఈ ప్రాంతంలో ముగ్గురు కాపలా దారులతోపాటుగా, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఫారెస్ట్ అధికారి సూచించగా, వెంటనే హెచ్చరిక బోర్డులతో పాటుగా, కాపలాదారు లను నియమించారు. త్వరలోనే సీసీ కెమెరాల పర్యవేక్షణలో మడ అడవుల సంరక్షణ ఉంటుందని కమిషనర్ రమేష్ తెలిపినట్టు ఫారెస్ట్ అధికారి తెలియజేశారు.

వారం రోజులు ఆగితే ఇక్కడ ఏం జరిగేదో...

ఫారెస్ట్ రేంజ్ అధికారి సత్యనారాయణ

మడ అడవుల సంరక్షణ కోసం, మొక్కల పెంపకం కోసం, యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడానికి ఇక్కడికి రావడంతో అసలు విషయం బయటపడిందన్నారు. వారం రోజులులు ఆగితే ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు జరుగుతాయో తెలిసేది కాదని, ముందుగానే మేల్కోవడంతో అసలు విషయం బయటపడిందన్నారు. కార్పొరేషన్ అధికారులు తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోతే మొక్కలు పెంపకం అవ్వదు.

కార్టూ'నిజం'

జాతకాలు కలిశాయి.. జిపిఎఫ్ ఏ రోజున ఖాతాలో వేస్తారో... కచ్చితంగా చెప్తే... ఆరోజు లగ్నపత్రిక ముహూర్తం పెట్టుకుంటార్ట!!!

అర్బన్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టణ లబ్ధిదారులకు కేటాయించిన లేఔట్‌లలో గృహాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లతో ఎంఒయు చేసుకున్న నేపథ్యంలో లక్ష్యాలకు అనుగుణంగా కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసేలా చూడాలని అధికారులకు కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. జిల్లాలో అర్బన్ హౌసింగ్ నిర్మాణాలపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా హౌసింగ్, డీఆర్‌డీఏ, మెప్మా, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, గ్రామీణ నీటి సరఫరా, పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపాలిటీల కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంవోయూ పూర్తిచేసిన లబ్ధిదారులకు డీఆర్డీఎ, మెప్మా సంస్థల ద్వారా ఎస్.హెచ్.జీ మహిళలకు రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. స్టేజ్ కన్వర్షన్ త్వరితగతిన జరిగేలా క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలన్నారు. హౌసింగ్, మున్సిపాలిటీ ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తయిన ఇళ్లకు వెంటనే మంచినీరు, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కాకినాడ పట్టణ లబ్ధిదారులకు కేటాయించిన కొమరగిరి లేఅవుట్, వివిధ మున్సిపాలిటీలలో ఇళ్ల నిర్మాణాల పురోగతిని కాంట్రాక్టర్ల వారిగా అధికారులతో సమీక్షించి ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న గహ నిర్మాణాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, మెప్మా పీడీ బి.ప్రియంవద, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవోలు పి.నారాయణ మూర్తి, కెఎన్‌వీ ప్రసాద్‌రావు, మున్సిపాలిటీల కమిషనర్లు, కాంట్రాక్టర్లు తదితరులు హాజరయ్యారు.

సామర్లకోట రూరల్ మండలం వేట్లపాలెం, జి.మేడపాడులో గృహ నిర్మాణ లబ్దిదారులతో ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షతన కాకినాడ డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి పాటంశెట్టి నారాయణమూర్తి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఒ నారాయణమూర్తి ఇళ్ళ నిర్మాణం పనుల తీరును వెలుగు సిబ్బందితో కలసి పరీక్షించి పలు సూచనలు చేశారు. వేట్లపాలెంలో లేఅవుట్‌లో మొత్తం 264 ఇళ్లకు గానూ 198 ఇళ్లు పలు దశల్లో ఉన్నట్లు ఎంపిడిఒ శ్రీలలిత చెప్పారు. జి.మేడపాడులో 298 ఇళ్ళకుగ గానూ 78 ఇళ్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదని, మిగిలినవి పలు దశల్లో ఉన్నట్లు చెప్పారు. ఉగాది నాటికి శ్లాబ్‌లు, ప్లాస్టరింగ్ దశలు పూర్తి చేసుకోవా లని లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగు డిఇ రెడ్డి, ఎఇ వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శులు మోషే, రెడ్డి, ఇంజనీరింగు అసిస్టెంట్‌లు, గ్రామ వలంటీర్‌లు, సచివాలయాల సిబ్బంది, హౌసింగ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు పరిశీలిస్తున్న అధికారులు

విజ్ఞానదాయకంగా సైన్స్ ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఎంజి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం సైన్స్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. 22, 23 తేదీలలో నిర్వహింపబడే కాకినాడ జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన సందర్భంగా ఈ పోటీలను నిర్వహించారు. పోటీలకు 18 పాఠశాల నుంచి 146 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన ముగ్గులు ఆకర్షణీయంగా, విజ్ఞాన దాయకంగా ఆకట్టుకున్నాయి. డిఇఒ కె.ఎన్. వి.ఎస్ అన్నపూర్ణ, కాకినాడ ఉప విద్యాశాఖధికారి ఆర్.జె. డి రాజు, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, డి.ఐ వి.పి.జి వాణీ కుమారి విద్యార్థుల ముగ్గుల ప్రదర్శనను తిలకించారు.

దాట్లకు మధునాపంతుల ఫౌండేషన్ కథా గౌరవ పురస్కారం

పల్లిపాలెంలో మార్చి 5న ప్రదానం

ప్రజాశక్తి - యానాం

యానాంకు చెందిన ప్రముఖకవి దాట్ల దేవదానంరాజు మధునాపంతుల ఫౌండేషన్ కథా గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కిరణ్ మధునాపంతుల నుంచి సమాచారం అందినట్లు దేవదానంరాజు తెలిపారు. మార్చి 5న కాజులూరు మండలం పల్లిపాలెంలోని ఫౌండేషన్ పాఠశాలలో జరిగే సాహితీ సభలో ఆయన ఈ పురస్కారం అందుకోనున్నారు. జ్ఞాపికతో పాటు రూ.20 వేల నగదు అందించి సత్కరించనున్నారు. తెలుగు సాహితీలోకంలో ప్రత్యేక గుర్తింపు పొందిన దాట్ల గతంలో పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మక కలైమామిణి, తెలుగురత్న అవార్డులు పొందారు. అలాగే పలు సంస్థలు ద్వారా పురస్కారాలు అందుకున్నారు. ఐదు కథా సంపుటాలను, ఏడు కవితా సంపుటాలతో పాటు రెండు దీర్ఘకవితలు, యానాం చరిత్ర గ్రంథం, చైనాయానాం యాత్రా కథనం వంటి రచనలు చేశారు. కొన్ని కథలు, కవితలు తమిళం, మళయాళం, హిందీ, ఇంగ్లీషు అలాగే ఫ్రెంచి భాషల్లోకి అనువాదం అయ్యాయి. మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు, ప్రముఖకవి శిఖామణి, మధునాపంతుల సత్యనారాయణమూర్తి, ముమ్మిడి చిన్నారి, చింతా కొండలరావు, పొనుగుమట్ల అశోక్ కుమార్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు. అలాగే ముక్కాముల చక్రధర్ కూడా కథా పురస్కారానికి ఎంపికైనట్టు దాట్ల తెలిపారు. గతేడాది ప్రసిద్ధ కథకుడు తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి, మధురాంతకం నరేంద్ర, చిరంజీవివర్మ ఈ అవార్డులను స్వీకరించారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని యర్ర పోతవరం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్‌టిసి బస్సు, మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇవి.. బైక్‌పై ద్రాక్షారామ వైపు నుంచి యానాం వైపు వెళుతున్న అల్లం అప్పారావును అద్దంపల్లి మలుపు వద్ద బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన అప్పారావును రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతనిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దీనిపై కేసు నమోదు చేసి కె.గంగవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

ప్రజాశక్తి-చాగల్లు

మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి గాయపడిన సంఘటనపై చాగల్లు పోలీసులు కేసు నమోదు చేశారు ఈనెల 18న కుంకడమల్లి గ్రామకుడలి వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఉన్నగట్ల గ్రామానికి చెందిన కె.సుబ్రహ్మణ్యంను వెనక నుంచి మోటార్ సైకిల్ ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన అతనిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి చేర్పించారు ఆస్పత్రి నుంచి అందిన వివరాల ప్రకారం సోమవారం కేసు నమోదు చేస్తే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు

వ్యక్తి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-చాగల్లు

కుటుంబ కలహాల కారణంగా వ్యక్తి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదుచేశారు. వివరాలు ఇవి.. చాగల్లు మండలం కలవలపల్లి గ్రామానికి చెందిన ఎం.హరికృష్ణ కుటుంబ కలహాలతో ఈనెల 18న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతని ఆచూకి లభ్యం కాకపోవడంతో తల్లి నాగమణి సోమవారం చాగల్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల తెలిపారు

పొగాకు బేరన్ దగ్ధం

ప్రజాశక్తి - గోపాలపురం

పొగాకు బేరన్ దగ్ధమై రూ.8 లక్షలు నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని వాదాలకుంటలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వాదాలకుంట దుగ్గిరాల చంద్రావతికి చెందిన పొగాకు బేరన్ రేసింగ్ సమయంలో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో పొగాకు, బేరన్ సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. రూ.8 లక్షల నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు.

రీ సర్వే రాళ్ల పనుల పరిశీలన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని నేలటూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే రాళ్లు పాతు పనులను మంగళవారం రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు సుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ జరుగుతున్న పరిస్థితుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకష్ణ రెడ్డి, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, హౌసింగ్ ఎఇ పివి.సత్యనారాయణమూర్తి, డిటి సిహెచ్.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కోరుకొండ

కోరుకొండ బస్టాండ్ అభివృద్ధికి సహకరించాలని రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ఆర్‌టిసి ఛైర్మన్ మల్లికార్జునరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందించారు. విజయవాడలో మల్లికార్జునరెడ్డిని ఎంఎల్ఎ కలిశారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కోరుకొండలో అధునాతన సౌకర్యాలతో కొత్త బస్ కాంప్లెక్సు నిర్మించాలని రాజా కోరారు. రాష్ట్రంలో చారిత్రక ప్రసిద్ధి చెందిన నరసింహస్వామి ఆలయాల్లో కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఒకటని తెలిపారు. నిత్యం వేలాది భక్తులు స్వామి దర్శనం నిమిత్తం కోరుకొండ వస్తుంటారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కోరుకొండలో కొత్త బస్టాండు నిర్మాణం అత్యవసరమన్నారు. ఈ మేరకు రూ.75 లక్షల అంచనాలతో రూపొందించిన ప్రతిపాదనలను ఆర్‌టిసి చైర్మన్‌కు అందించారు. ఇంజినీరింగ్ అధికారులతో స్థలపరిశీలన జరిపించి, త్వరలో నిర్ణయం తీసుకుంటామని చైర్మన్ హామీఇచ్చినట్లు తెలిపారు.

క్షయ నివారణపై ర్యాలీ

ప్రజాశక్తి - పెరవలి

కానూరు పిహెచ్‌సిలో మంగళవారం సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ వి.ఆశాజ్యోతి ఆధ్వర్యంలో క్షయ నివారణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.తేజశ్రీ క్షయ, నివారణ, చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒలు ఎజె.సంధాని, జి.సత్యేంద్రకుమార్, ఎంపిహెచ్ జి.దుర్గాప్రసాద్, రాజశేఖర్, ఏడుకొండలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న రూరల్ ఎంఎల్ఎ బుచ్చయ్య చౌదరి

తలసేమియా బాధితురాలికి సాయం

ప్రజాశక్తి - కడియం

కడియపుసావరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గల్లా దుర్గ కుమార్తె గల్లా నాగలక్ష్మి తలసేమియా వ్యాధితో బాధపడుతుంది. రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆమె వైద్య చికిత్స నిమిత్తం రూ.25వేల సాయం అందించారు. గోరంట్ల మాట్లాడుతూ ప్రభుత్వం తలసేమియా బాధితులను ఆదుకోవాలన్నారు. టిడిపి హయాంలో తలసేమియా బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అందించేవారమన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎవరికీ సాయం అందట్లేదన్నారు.

నేటితో ముగియనున్న హాకీ ఛాంపియన్‌షిప్

క్వాటర్స్ చేరిన ఒడిశా, కర్ణాటక, జార్ఖండ్, హర్యానా, పంజాబ్, బెంగాల్

నేటి తేలనున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ భవితవ్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా క్రీడా సమస్త మైదానంలో జరుగుతున్న 13వ ఇండియా సీని యర్ మహిళా, జాతీయ ఛాంపియన్ షిప్ లీగులు బుధవారంతో ముగియ నున్నాయి. ఇప్పటికే ఒడిశా, కర్ణాటక, జార్ఖండ్, హర్యానా, పంజాబ్, బెంగాల్ క్వాటర్స్‌కు చేరుకోగా, మరో రెండు జట్లు భవితవ్యం బుధవారం జరిగే లీగులతో తేలనుంది. మంగళవారం జరిగిన హాకీ మ్యాచ్లు ఏకపక్షంగా సాగాయి. కేరళ, రాజస్థాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. రాజస్థాన్ జట్టు కేరళ జట్టుకు నాలుగు గోల్స్ సమర్పించుకొని ఇంటి బాట పట్టింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కేరళ రాష్ట్రానికి చెందిన ఆర్య ఎంపికయింది. చండీగర్, గోవా జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్ ఆసక్తి కరంగా సాగినా, గోవా జట్టుపై చండీగర్ జట్టు 4 గోల్స్ తో విజయం సాధించగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రాఖి సొంతం చేసుకుంది.

ఢిల్లీ, తెలంగాణ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఢిల్లీ పూర్తి ఆధిపత్యాన్ని కనబ రుస్తూ చివరివరకు తెలంగాణకు ఒక గోలు వేయలేక 8 గోల్స్ సమర్పించుకుని ఇంటి బాట పట్టింది. అయితే ఢిల్లీ జట్టు క్వార్టర్స్ కు చేరేందుకు రేపు లీగుపై ఆధారపడి ఉంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రూబీ సొంతం చేసుకుంది. జార్ఖండ్ -చత్తిసగడ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో జార్ఖండ్ 12 గోల్స్ సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జార్ఖండ్‌కు చెందిన అల్కా సొంతం చేసుకుంది. హర్యానా- అస్సాం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ చివరివరకు హర్యానా టీం అస్సాం జట్టుపై ఆధిక్యంగా ఉంటూ 9 గోల్స్ సాధించి విజయం సాధించింది. ఇప్పటికే క్వాటర్స్‌కు చేరుకున్న హర్యానా టీం టేబుల్ పట్టికపై ఏ స్థానం సాధిస్తుంది అనేది వేచి చూడాల్సింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దేవికాసేన్ సొంతం చేసుకుంది.

హోరాహోరీ తలపడుతున్న చండీగర్ -గోవా జట్లు

నేటి మ్యాచ్ వివరాలు

ఉదయం : 7 గంటలకు మహారాష్ట్ర- తమిళనాడు
ఉదయం: 8:46 కు పాండిచ్చేరి- అండమాన్ నికోబర్
ఉదయం: 10:30కు మధ్యప్రదేశ్- ఢిల్లీ
సాయంత్రం : 3:45 తెలంగాణ- మణిపూర్

23న కాకినాడలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ

వికాస కార్యాలయంలో ఈ నెల 23వ తేదీ గురువారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కేఎల్ రావు ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలో టెలికాలర్, జూనియర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, పి.ఒ ఉద్యోగానికి ఏదైనా డిగ్రీ, ఎం.బి.ఎ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు 16 వేల రూపాయలు నుండి 20 వేల రూపాయలు వరకు జీతం ఉంటుందన్నారు. డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్) ఉద్యోగానికి బి.ఎస్సి కెమిస్ట్రీ, బి.జెడ్.సి, ఎం.పి.సి, సి.బి.జెడ్ గ్రూప్ లో 2017 నుండి 2022 సంవత్సరాలలో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.17 వేల జీతం, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. ఐసాన్ ఎక్స్ పీరియన్సెస్ కంపెనీలో కస్టమర్ సపోర్ట్ అసోసియేట్ ఉద్యోగానికి ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.14 వేల జీతం, ఇన్సెంటివ్స్ ఉంటాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 23వ తేదీ గురువారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో గల వికాస కార్యాలయం వద్ద ఉదయం 9.30 గంటలకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరుకావలన్నారు. మరిన్ని వివరాలకు 8297400666 నెంబర్లోను, www.vikasajobs.com సంప్రదించాలన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఇజ్రాయిల్‌కు ఎంఎల్‌సిపై హర్షం

ప్రజాశక్తి - కోటనందూరు

బొమ్ము ఇజ్రాయిల్‌కు ఎంఎల్‌సి ఇవ్వడంపై మంగళవారం పాత కొట్టాంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్షులు, మండల అధ్యక్షుడు ఆరుగుల మోషే ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావ్ విగ్రహానికి, వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి చేశారు. కార్యక్రమంలో మార్త మాణిక్యం, లోవరాజు, టి.లోవరాజు, ఎం.చిన్న అప్పారావు, శేఖర్, ఏ సత్తిబాబు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలలో మంగళవారం విద్యార్థులకు వినియోగదారుల చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు .వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా కన్స్యూమర్స్ కమిషన్ కమిటీ సభ్యులు సిహెచ్ నాగేశ్వరరావు, చెక్కా సుశీల లు ముఖ్య అతిథులుగా వినియోగదారులు మోసాలకు గురైనప్పుడు క్లెయిమ్ చేసే విధానం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ టీ వీరయ్య చౌదరి, వినియో గదారుల సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు,టి సత్యనారాయణ, కెవిపి లక్ష్మి పాల్గొన్నారు.

పందుల కళేబరాలు పూడ్చివేత

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో శివారు పోలవరం కాలవలో వైరస్ తో మతి చెందిన పందులను పడేయడం వల్ల దుర్వాసన వెదజల్లే నాన్న ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రజాశక్తిలో వచ్చిన కథనంతో కదలిక వచ్చి రైతులకు మంగళవారం ఊరట లభించింది ప్రజాశక్తి పత్రికలో రెండు రోజులుగా వచ్చిన కథనాలతో ఇఒపిఆర్‌డి బిఎస్ఎన్ మూర్తి ఆదేశాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శి కాలువలో పడి ఉన్న పందుల కళేబరాలను తొలగించి పూడ్చివేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ పరిస్థితి పునరావృతం కాకుండా పందులు పెంపకందారులపై కేసులు నమోదు చేసిచర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఉన్నతాధికారులను కోరుతున్నామన్నారు

పశు సంపద అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

బహుమతులు అందుకుంటున్న పాడి రైతు

ప్రజాశక్తి - కోటనందూరు

పశు సంపద అభివద్ధి ప్రభుత్వ లక్ష్యమని మండల అధ్యక్షుడు ఎల్. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డిఎల్‌డిఏ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో సూర్యపురాజుపేటలో ముర్రా జాతి లేక దూడల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం పశువుల ఉత్పత్తికి ఆధునికమైన పద్ధతులను ఉపయోగి స్తున్నారని, పశువులు రోగాల బారిన పడినా, గాయపడిన పశువులకు తక్షణమే వైద్యం అందిం చాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సంచార వైద్య విధానంతో పశువుల మరణాల గణనీయంగా తగ్గి, పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతమవుతున్నారన్నారు. పలు రకాల లేగదూడల ప్రదర్శనలో ఉత్తమ జాతి పశువులను, లేక దూడలు పెంచుతున్న రైతులకు బహుమతులను అందజేశారు. పశుసంవర్ధక శాఖ ఏడి వడ్డి శ్రీధర్, వైసిపి నాయకులు రుతల జోగిరాజు, అన్నమరెడ్డి గంగు నాయుడు, నల్లమిల్లి గోవిందు, వైద్యులు భవాని, రత్నం, తేజ, ప్రదీప్ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీ మృతుల కుటుంబానికి స్థలం మంజూరు

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని ఎస్. పైడిపాల గ్రామంలో ఇటీవల జరిగిన క్వారీ బ్లాస్టింగ్ ప్రమాదంలో మృతి చెందిన భార్యా భర్తల కుటుంబానికి చెందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ఆదేశాల మేరకు రౌతులపూడి గ్రామ శివారున గృహ నిర్మాణానికి కేటాయించిన భూమిలో నివాస స్థలం మంజూరు చేశారు మంగళవారం తహశీల్దార్ శివకుమార్ ఆదేశాల మేరకు మృతుల కుటుంబ సభ్యులకు విఆర్‌ఒ గిరి పట్టాను అందజేసి స్థలం కేటాయింపు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వరహాలు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో ఇటీవల సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మించనున్న డ్రెయినేజీ పనులకు సర్పంచ్ దాసరి సన్యాసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పైల సీత, వార్డు నెంబర్ నాగేశ్వరరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ కవితలతో యువతలో ఉత్తేజాన్ని నింపాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

శ్రీశ్రీ కవితల ద్వారా యువతలో ఉత్తేజాన్ని నింపాలని సిపిఎం జిల్లా నాయకులు కెఎస్.శ్రీనివాస్ అన్నారు. తాళ్లరేవు ప్రజాసంఘాల భవనంలో సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెడ్ బుక్ డే సందర్భంగా మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కవితలను, అభ్యుదయ పాటలను ఆలపించి వినిపించారు. ఈ సందర్భంగా కెఎస్.శ్రీనివాస్ మాట్లాడారు. రెడ్ బుక్ డే ప్రాధాన్యత, ప్రస్తుత పరిస్థితుల్లో మహాప్రస్థానం ఆవశ్యకత వివరించారు. ప్రజా సంఘాల భవనంలో ప్రతి నెల 21న మహనీ యుల చరిత్రపై కార్యక్రమాలు నిర్వహించడానికి తీర్మానించారు. కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, వడ్డీ ఏడుకొండలు, వళ్ళు రాజు బాబు, నల్లి ఈశ్వరరావు, రామాడి సామ్సన్, దుప్పి అదష్టదీపుడు మందనక్క తణుకు రాజు, గుత్తుల మల్లేశ్వర రావు, చిన్ని, అత్తిలి బాబూరావు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి : సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపల్లి సిఐటియు కార్యాలయంలో ఆశ వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్‌వివిధ రంగాలతోసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోపలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి కెవివి సత్య నారాయణ, సిహెచ్ పద్మ ముఖ్య అతిథిగా పాల్గొనిపలు సూచనలు అందిం చారు. కార్యక్రమంలోజిల్లా రైతు సంఘం కార్యదర్శి జి.అప్పారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వర రావు, బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి సిహెచ్ సాంబశివకుమార్ పాల్గొన్నారు

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో...

ప్రజాశక్తి రాజమహేంద్రవరం ఎడిషన్ కార్యాలయంలో సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.పావనమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యవక్తగా సిపిఎం జిల్లా కన్వీనర్ టి.అరుణ్ పాల్గొని మాట్లాడారు. రెడ్‌బుక్ డే విశిష్టతను వివరించారు. సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్, ప్రజాశక్తి సిబ్బంది, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


ఆశ్వని నాగేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

అశ్వనీ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం:

ఇటీవల అన్నవరం పాలకవర్గ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన నక్క అశ్విని, నాగేశ్వరరావు దంతపతులను ప్రతిపాడు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి వాసు మాట్లా డుతూ పాత్రికే కుటుంబానికి చెందిన అశ్వినికి అన్నవరం పాలకమండలిలో చోటు కల్పించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మానూరి గంగరాజు, ఎండి అధికారి, తుమ్మల సుబ్బు, దాడిశెట్టి వీరబాబు, ప్రగడ రామకృష్ణ, ఎస్‌కె సలీం, నీలి రాంబాబు తదితరులు ఉన్నారు.

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని చిత్రాడ గ్రామంలోని జగప్ప చెరువు ఈబీసీ కాలనీలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 132లో గ్రామానికి చెందిన కొంత మంది షెడ్లు, పాకలు నిర్మించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి భవాని శంకర్ ఫిర్యాదు మేరకు మంగళవారం రెవెన్యూ పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని ఆక్రమణలు తొలగించేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఆక్రమణదారుల పాకలను జెసిబి సాయంతో పోలీసులు తొలగించారు. అయితే షెడ్డు నిర్మించుకున్న మహేష్ కుటుంబ సభ్యులు తమ షెడ్లు కూల్చివేస్తే ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. దాంతో వారికి కాస్త గడువు ఇచ్చారు. బాధితులు మాట్లాడుతూ గతంలో తమకు పట్టాలిచ్చారని నేటికీ స్థలాలు చూపించక పోవ డంతో వేరే దారిలేక ఇక్కడ పాకలు నిర్మించు కున్నామన్నారు. కుటుంబ సమేతంగా రోడ్డును పడ్డామని అధికారులు ఆదుకోవాలని కోరుతున్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపు

రేషన్ డీలర్ల సంఘం మాజీ అధ్యక్షులు మృతి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

యు కొత్తపల్లి మండలం రేషన్ డీలర్ మాజీ అధ్యక్షులు గంట్రోత్ గౌరీ శంకర్ (65)మంగళవారం కాకినాడలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో ఆస్పత్రిలో చేర్చగా మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒడలంలోని రేషన్ డీలర్లు విచ్చేసి ఆయన పార్థి దేహం వద్ద మ నివాళులర్పించారు.

గౌరీ శంకర్రావు (ఫైల్)

పాస్‌పోర్టు పోయినది

ముమ్మిడివరం మండలం, కొమానపల్లి గ్రామస్తులైన నక్క నాగరాజు, తండ్రి: వెర్రియ్యకు చెందిన పాస్‌పోర్టు పడిపోయినది. **పాస్‌పోర్టు నెం. A7503549 ది.28-01-2023వ** తేదీన బైక్‌పై కొమానపల్లి నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గం మధ్యలో పాస్‌పోర్టు పడిపోయినది. దొరికిన వారి ఈ క్రింది అడ్రసుకు అందజేయగలరు.

నక్క నాగరాజు
తండ్రి: వెర్రియ్య, డో.నెం.1-125,
కొమానపల్లి, ముమ్మిడివరం మండలం,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
పిన్: 533216
సెల్: 98665 77007

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అమలాపురం

అగ్ని ప్రమాదబాధితులకు మంగళవారం అమలాపురం ఎంపీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ చింతా అనురాధ సౌజన్యంతో వారికీ ఆర్థిక సహాయం, నిత్యావసరాలు, దుస్తులు అందజేయశారు. అల్లవరం మండలం సామంతకుర్రు పంచాయతీ పుంతపేట అంబేద్కర్ నగర్ లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్ళు కాలిపోయి నిరాశ్రయులైన నక్కా ధనలక్ష్మీ నక్కా వీరబాబు కుటుంబాలకు చింతా కష్ణమూర్తి ఫౌండేషన్ ద్వారా ఈసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు కర్రీ సత్యశ్రీను, సుందరనీడి సాయిబాబు, వైసిపి మండల వైస్ ప్రెసిడెంట్ చెదళ్ల వాసుదేవుడు, పలువురు గ్రామస్తులు టీమ్ అనురాధ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** విలసవిల్లి మెయిన్ రోడ్డు లో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై రెండు కుటుంబాలు నిరాశ్రులయ్యారు. ఈ అగ్ని ప్రమాదంలో బాసిన శ్రీనివాసరావు, ముచ్చల మహాలక్ష్మి ల కుటుంబాలు సర్వం కోల్పోయారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఆస్తి నష్టం సుమారు రూ.5 లక్షలు ఉంటుందని అంచనా. అగ్ని ప్రమాదంలో స్కూల్ సర్టిఫికెట్లతో పాటు రూ.8 వేలు నగదు, ఇంటి సామగి కాలిపోయాయని బాధితులు తెలిపారు. అగ్నిప్రమాద బాధితులకు సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎంవి. రమణ, విఆర్‌ఒ అహ్మద్ ఆలీషాలు తక్షణ సాయం అందించారు.

పన్నుల వసూళ్ల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-మండపేట

ఇంటి పన్నుల వసూళ్ల వేగవంతానికి చర్యలు చేపట్టాలని డిపిఒ కృష్ణకుమారి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బదితో ఇంటి పన్నుల వసూలు, స్వమిత్రా సర్వే తదితర అంశాలపై మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అధ్యక్షతన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో 385 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 179 మంది కార్యదర్శులు రెగ్యులర్ కాగా మిగిలిన పంచాయతీల్లో ఇన్చార్జుల పాలను నడుస్తోందన్నారు. జిల్లా మొత్తం మీద రూ.37.23 కోట్ల డిమాండ్ ఉండగా ఇప్పటివరకు రూ.24.54.కోట్ల వసూలు అయిందన్నారు. 1610 మంది గ్రీన్ అంబాసిడర్ లు ఉండగా వీరికి ఆరు నెలల పాటు వేతనాలు ఇచ్చామన్నారు. మరో నాలుగు నెలలపాటు ఇవ్వాల్సి ఉందన్నారు. గతంలో స్వచ్ఛ సర్వేక్షన్ నుంచి వీరికి వేతనాలు వచ్చేవని ప్రస్తుతం అక్కడి నుంచి రావడం లేదన్నారు. అనంతరం ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ మండపేట మండలంలో రూ.4.50 కోట్ల డిమాండ్ ఉండగా రూ.3.54 కోట్లు వసూలు అయిందన్నారు. నాన్ టాక్సెస్ సంబంధించి రూ.1.68 కోట్లు ఉండగా రూ.1.33 కోట్లు వసూలు అయిందన్నారు. **కాట్రేనికోన** గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్నులు, ఇతర పన్నులు నూరు శాతం వసూలుకు చర్యలు ప్రారంభించాలని కాట్రేనికొన ఎంపిడిఒ కె.కామేశ్వర రావు ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పందన ఫిర్యాదులపై అర్జీదారునితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 16/2019
O.S.No. 107/2018

బిట్వీన్:
బొక్కా నాగవెంకట సత్యశివప్రసాద్ ...డి. హెచ్. ఆర్
మరియు
గుత్తుల సుబ్బలక్ష్మి, భర్త: రామకృష్ణ, 35 సం॥లు, హిందూ, గృహిణి, డో.నెం. 5-160, పితాని వారి పాలెం, కామనగరువు. ...జె.డి.ఆర్

ఈ దిగువ షెడ్యూలు ఆస్థి వేలపు ప్రకటన

ఈ నెంబరు అమలు గ్రంథంలో పై జె.డి.ఆర్.యొక్క ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని వేలము వేయుటకు శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు ప్రకారం **ది.03-03-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట పై ఆస్థిని వేలంలో పాడుకొనదలచిన వారు హాజరు అయ్యి పాట వివరములు, షరతులు వగైరాలు నజారత్ ఆఫీసు నుండి పొంది వేలం పాటలో పాల్గొనవచ్చును.**

వేలం వేయు ఆస్తి వివరము

తూ॥గో॥జిల్లా, అమలాపురం ఎస్.ఆర్.ఓ.లో చేరిన, ఉప్పలగుప్తం మండలం, విలసవిల్లి గ్రామ పంచాయితీ విలసవిల్లి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం రి.స.నెం. 107/4లో పూరా య.1.07ట్లులో దక్షిణం వైపు మధ్య య.0.11ట్లు ఆకుమడి భూమికి హద్దులు:
తూర్పు: ఇరిగేషన్ బోదె, గవర్నమెటు పుంత. **దక్షిణం:** ఈరోజున జి.శ్రీనివాసరావు గార్కి విక్రయించిన భూమి. **పడమర:** డి.లక్ష్మి ప్రియ వగైరాల భూమి. **ఉత్తరం:** కె.సత్యనారాయణ గార్కి ఈరోజున విక్రయించిన భూమి.

ఈ హద్దుల మధ్యస్తమయిన య.0-11ట్లు భూమి ఈజిమెంటరీ హక్కులు సర్వం సహా.

డి.హెచ్.ఆర్. విలువ : రూ.2,75,000/-
అమీనా విలువ : రూ.2,75,000/-

అమలాపురం, 19-02-23. **జి.ఎస్.నాయుడు,** అడ్వకేట్, అమలాపురం.

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 247/2021 in O.S. 143/2021

Between:
రాయుడు గోవిందరాజు ...పిటీషనర్
మరియు
రావు వెంకటపతి రాజేంద్ర @ రావు వెంకటపతి రాజేంద్రప్రసాద్ ...రెస్పాండెంట్
To,
రావు వెంకటపతి రాజేంద్ర @ రావు వెంకటపతి రాజేంద్రప్రసాద్
తండ్రి : వెంకట రామారావు, వయస్సు 60 సం॥లు రిటైర్డ్ ఎంప్లాయి, R/o. డో.నెం. 3-322, 1వ అంతస్తు, గంగరాజు నగర్, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ హాజరు నిమిత్తం **ది. 28-02-2023** వాయిదాగా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
పిటీషనర్ తరపు అడ్వకేట్
రామచంద్రపురం ది.21-2-2023 రామచంద్రపురం, సెల్: 9849379828

దావా సమను

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 143/2021

Between:
రాయుడు గోవిందరాజు ...వాది
మరియు
రావు వెంకటపతి రాజేంద్ర @ రావు వెంకటపతి రాజేంద్రప్రసాద్ ...ప్రతివాది
To,
రావు వెంకటపతి రాజేంద్ర @ రావు వెంకటపతి రాజేంద్రప్రసాద్
తండ్రి : వెంకట రామారావు, వయస్సు 60 సం॥లు రిటైర్డ్ ఎంప్లాయి, R/o. డో.నెం. 3-322, 1వ అంతస్తు, గంగరాజు నగర్, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC

పై నెంబరు దావా నందు ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 28-02-2023** వాయిదాగా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం ది.21-2-2023 రామచంద్రపురం, సెల్: 9849379828

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం. 270/2017

పార్టీలు:
కురపటి వెంకట నరసింహారావు -వాది
మరియు
వి.చందన శ్రీరూప అనే ముదునూరి చందన శ్రీరూప & వగైరా -ప్రతివాదులు

1. వి.చందన శ్రీరూప అనే ముదునూరి చందన శ్రీరూప, (భర్త) ముదునూరి శ్రీనివాసరాజు, హిందువు, వయస్సు 37 సం॥లు, డోరు నెం. 5-337, 12 బృందావన్ అపార్టుమెంటు, గాయత్రి నగర్, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు జిల్లా.
3. చంద్రు మురళీకృష్ణ, (తండ్రి) సత్యనారాయణ, హిందువు, వయస్సు 53 సం॥లు, డోరు నెం. 13-3-11, రామాలయం దగ్గర, గొల్ల వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా.
4. గుడపాటి స్టాలిన్, (తండ్రి) వెంకటరావు, హిందువు, వయస్సు 62 సం॥లు, డోరు నెం. 74-6-8, ప్రకాష్‌నగర్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై వాది ప్రతివాదులపై **ది. 18-01-2017వ సం॥రం తేదీన** వ్రాయబడిన రిజిష్టర్డు క్రయ **దస్తావేజు నెంబర్లు 587/2017 మరియు 594/2017** ర్లును రద్దు నిమిత్తము దాఖలు చేసిన పై దావా మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 28-02-2023వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 28-02-2023వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై దావా మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
వాది తరపున అడ్వకేట్
డోరు నెం.86-11-11/1, వాడ్రేవునగర్
తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం

‘ఉపాధి’ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో రూ.25 కోట్ల ఉపాధి హామీ చట్టం నిధుల దుర్వినియోగంపై చినకొండేపూడికి చెందిన సామాజిక ఉద్యమకారుడు చిడిపి నకుల సురేష్ జాతీయ ఉపాధి హామీ మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సీతానగరం మండలంలో 2020-21 సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు కొనుగోలు చేసింది. ఆ భూములు పూర్తిగా వ్యవసాయ, వరదముంపు భూములు. వాటిని అభివృద్ధి చేయడం కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి సుమారుగా రూ.25 కోట్లు పనులు చేసినట్టు చూపారన్నారు. రైతుల నుంచి మట్టి సేకరించామని చెబుతున్నారన్నారు. అయితే సీతానగరం, కోరుకొండ, దేవిపట్నం తహసీల్దార్లు మాత్రం మట్టి తవ్వకాలకు అనుమతులు లేవని చెబుతున్నారని తెలిపారు. రఘుదేవపురం, కూనవరం గ్రామాల మధ్య సుద్ద కొండను 90శాతం తొలగించి చదును చేశారన్నారు. ఆ ప్రాంతంలో పనులు జరిగినట్టుగా ఆనవాళ్ళు లేకపోయినప్పటికి కోట్లాది రూపాయిల పనులు చేసినట్టు నిధులు తీసుకున్నారని తెలిపారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడమే కాకుండా నిధులు రికవరీ చేయాలని కోరినట్టు తెలిపారు.

కాకినాడ నగరపాలక సంస్థ

Roc. No. 6888/2022-23/G2 తేది: 21-02-2023

టెండరు నోటీసు

2022-23వ సంవత్సరమునకు స్టేషనరీ మరియు ఇతర సామాన్లు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండరు ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ ప్రకారము నిర్వహించబడును.

టెండరు షెడ్యూలు ధర చెల్లించు ఆఖరి తేది	: 09-03-2023 సాయంత్రం గం॥ 5.00ల వరకు
టెండరు షెడ్యూలు దాఖలు పరచు సమయము	: 10-03-2023 సాయంత్రం గం॥ 4.00ల వరకు
టెండరు తెరవబడు సమయము	: 10-03-2023 సాయంత్రం గం॥ 4.30ల వరకు
టెండరు షెడ్యూలు ఖర్చులు	: రూ. 2,000/-
టెండరు ధరావత్తు	: రూ. 20,000/-

మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు సమయములో జనరల్ విభాగము నందు తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనరు,** నగరపాలక సంస్థ, కాకినాడ